
క్రైస్తవ మాసపత్రిక
క్రీపావాక్యము
www.preachers training school.in
మే
2025

Editor:
**Dr. K.G. Kumar,** Founder, President & Director, Preachers Training Schools

ఈ సంచికలో . . .

1. క్రీస్తునందు స్థిరులు - కె.జి. కుమార్
2. ధనాపేక్ష - పి. చంద్రశేఖర్
3. ఈ నలుగురు - డి. శ్రీధరరావు
4. ఓ జీవన నేస్తమా జాగ్రత్త ! - 139 - కె. సంధ్యారాణి
5. పరిచర్య - కె.జి. కుమార్

**OWNERSHIP INFORMATION:**

| | | |
|---|---|---|
| Publisher | : | Dr. K.G. Kumar |
| Printer | : | Mr. G. Venkateswarao |
| Owner | : | Dr. K.G. Kumar |
| Printing Press | : | Near Pindala Tank<br>Jawahar Street<br>Kakinada-533003 |
| Place of Publication | : | Turangi, Kakinada-533 016<br>D.No.7-113, Ravindranagar,<br>Turangi, Kakinada-533 016,<br>E.G.Dist., A.P., |
| Periodicity of Publication<br>& Language | : | Monthly, Telugu & English |
| Nationality | : | Indian |

సింగిల్ కాపీ : 20/- సంవత్సరపు చందా : 200/- జీవితకాలపు చందా : 1500/-

మీచందాను ఈ దిగువ బ్యాంకు అకౌంట్కైనను పంపవచ్చును

**ది సౌత్ ఇండియన్ బ్యాంక్, కాకినాడ**

RTGS Code: SIBL0000126, అకౌంట్ నెం. 0126053000006977

ఫోన్ పే నెం. 9441754711

కృపావాక్యము మాసపత్రిక కావలసినవారు చందా పంపవలసిన చిరునామా

ఎడిటర్, కృపావాక్యము cell: 9849031095, 9441754711
రవీంద్రనగర్, తూరంగి
కాకినాడ-533016, తూ.గో.జిల్లా, ఆం.ప్ర., ఫోన్: 2342125
Email: kedarisetti_2000@yahoo.com
Website: www.preacherstrainingschool.in

# క్రైస్తవమిత్రము

CHURCH OF CHRIST

Pleading for the Unity of Brotherhood

క్రీస్తుసంఘము. మత్త. 16:18, ఎఫె. 1:22,23, కొల. 1:18,24, రోమా 16:16

సంపుటి 28 | మే 2025 | సంచిక 5


## క్రీస్తునందు స్థిరులు

**కొల. 2:6-7**

కావున మీరు ప్రభువైన యేసుక్రీస్తును అంగీకరించిన విధముగా ఆయనయందు వేరుపారినవారై, యింటివలె కట్టబడుచు, మీరు నేర్చుకొనిన ప్రకారముగా విశ్వాసమందు స్థిరపరచబడుచు, కృతజ్ఞతాస్తుతులు చెల్లించుటయందు విస్తరించుచు, ఆయన యందుండి నడుచుకొనుడి.

1) యేసుక్రీస్తును అంగీకరించిన విధముగా

భయముతో, వణకువతో, భక్తితో, మారుమనస్సుతో, కన్నీళ్ళతో విశ్వాసమును గలవారిగా బాప్తిస్మముతో కడుగబడిన భక్తి విశ్వాస్యతలు

2) ఆయనయందు వేరుపారినవారై దృఢముగాను, స్థిరముగాను ఉండవలెను.

అలాగు క్రీస్తునందు వేరుపారినవారై గొప్పగా భూమియందు వ్యాప్తిచెంది గొప్ప వృక్షముగా అభివృద్ధి చెంది విస్తరించి ఫలించినవారై

3) ఇంటివలే కట్టబడి:- భూమిమీద మన గుడారమైన యీ నివాసము శిథిలమై పోయినను, చేతిపనికాక దేవునిచేత కట్టబడినదియు నిత్యమైనదియునైన నివాసము పరలోకమందు మనకున్నదని యెరుగుదుము. మనము దిగంబరులము కాక వస్త్రము ధరించుకొనినవారముగా కనబడుదుము. కాబట్టి పరలోకమునుండి

వచ్చు మన నివాసము దీనిపైని ధరించుకొన నపేక్షించుచు దీనిలో మూల్గుచున్నాము. ఈ గుడారములోనున్న మనము భారము మోసికొని మూల్గుచున్నాము. 2 కొరి. 5:1
కాబట్టి మనకు సమయము దొరకినకొలది అందరి యెడలను, విశేషముగా విశ్వాస గృహమునకు చేరినవారియెడలను మేలు చేయుదము. గల. 6:10
దేవుని యింటిపైన మనకు గొప్ప యాజకుడున్నాడు గనుకను (హెబ్రీ 10:21)

4) మీరు నేర్చుకొన్న ప్రకారము. సహోదరులారా, మీరు నేర్చుకొనిన బోధకు వ్యతిరేకముగా భేదములను ఆటంకములను కలుగజేయువారిని కనిపెట్టి యుండుడని మిమ్మును బతిమాలుకొనుచున్నాను. వారిలోనుండి తొలగిపోవుడి. అట్టివారు మన ప్రభువైన క్రీస్తుకుకాక తమ కడుపునకే దాసులు. వారు ఇంపైన మాటలవలనను, ఇచ్చకములవలనను నిష్కపటుల మనస్సులను మోసపుచ్చుదురు. రోమా 16:17,18. నేను సాత్వికుడను దీనమనస్సు గలవాడను గనుక మీమీద నా కాడి ఎత్తికొని నాయొద్ద నేర్చుకొనుడి; అప్పుడు మీ ప్రాణములకు విశ్రాంతి దొరకును. మత్త. 11:29

5) కృతజ్ఞతాస్తుతులు చెల్లించుటయందు.
ఎవడును కీడునకు ప్రతికీడు ఎవనికైనను చేయకుండ చూచుకొనుడి, మీరు ఒకని యెడల ఒకడును మనుష్యులందరి యెడలను ఎల్లప్పుడు మేలైనదానిని అనుసరించి నడుచుకొనుడి. ఎల్లప్పుడును సంతోషముగా ఉండుడి. యెడతెగక ప్రార్థన చేయుడి; ప్రతి విషయమునందును కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి. ఈలాగు చేయుట యేసుక్రీస్తునందు మీ విషయములో దేవుని చిత్తము. 1 థెస్స. 5:15,16,
యాకో. 4:16 ఇప్పుడైతే మీరు మీ డంబములయందు అతిశయపడుచున్నారు. ఇట్టి అతిశయమంతయు చెడ్డది.

6) విస్తరించుచు అభివృద్ధి పొందాలి

7) ఆయనయందు వుండి నడచుకొనుడి క్రీస్తునందు ప్రభువు ప్రతి ఆజ్ఞను పాటించువారై యుండవలెను.

# ధనాపేక్ష

పి. చంద్రశేఖర్, M.A., B.D.
PT School 9666526240

ప్రియమైన కృపావాక్యము పాఠకులందరికి నా హృదయపూర్వక వందనములు. ఈ గొప్ప పత్రిక ద్వారా మీతో దేవుని వాక్యమును పంచుకొను గొప్ప తరుణమునిచ్చిన దేవదేవునికి నా కృతజ్ఞతాస్తుతులు మరియు మమ్మును ఎల్లప్పుడూ ప్రోత్సహించుచున్న ప్రియులు డా॥ కె.జి.కుమార్‌గారికి నా హృదయపూర్వక వందనములు. నేటి సమాజములో డబ్బు అత్యంత ప్రాధాన్యమైనది. ఒకడు ధనమును బాగా సంపాదిస్తే దానినిబట్టి అతడు ఘనుడని అతడు సంపాదించలేకపోయినచో దానినిబట్టి అతడు అల్పుడని ఈ లోకం నిర్ణయిస్తుంది. ఒకని ఘనతను అతని వెనుక ఉన్న ధనమునుబట్టి అంచనా వేస్తుంది లోకము. ఒక మనిషి ఈ లోకములో బ్రతకడానికి ధనము అవసరము కాని "దురాశ దుఃఖానికి చేటు" అను లోకోక్తి కలదు. "దుర్లాభమును ద్వేషించువాడు దీర్ఘాయుష్మంతుడగునని (సామె. 28:16లో) వ్రాయబడి యున్నది. "మీరు ఏ విధమైన లోభమునకు ఎడమియ్యక జాగ్రత్తపడుడి, ఒకని కలిమి విస్తరించుట వాని జీవమునకు మూలము కాదని" ప్రభువైన క్రీస్తు బోధించారు (లూకా 12:15).

ఈ లోకములో జరిగే అన్ని పాపాలకు మూలకారణము ధనాపేక్ష అని మనము తెలిసికొనవలెను. "ఎందుకనగా ధనాపేక్ష సమస్త కీడులకు మూలము; కొందరు ఆశించి విశ్వాసము నుండి తొలగిపోయి నానాబాధలతో తమ్మును తామే పొడుచుకొనిరి" (1 తిమో. 6:10). ధనమును ఒక దేవతగా ఎంచి దానిని దేవునిని ఒకే సమయమున ఆరాధింపలేమని చెప్పిరి. ధనమును (Mammon) మమ్మోను అని సిరియక్ భాషలో వాడిరి. "మీరు దేవునికిని సిరికిని (Mammon) (మమ్మోను) దాసులుగా నుండనేరరని ప్రభువు చెప్పెను (మత్త. 6:24, లూకా 16:9,11,13).

ధనాపేక్షవలన నశించినవారు:-

1. **ఆకాను:-** ఆకాను అనగా బాధకు కర్త అని అర్థము. ఇతడు యూదా గోత్రములోని జెరహుయొక్క కుమారుడు. ధనాపేక్షవలన ఇశ్రాయేలు సైన్యమునకు ఓటమి కలిగించాడు. యెరికో పట్టణమును పట్టుకొనునప్పుడు దోపుడుసొమ్ము తెచ్చి తన గుడారములో తన కొరకు ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాకు విరోధముగా దోపుడు

సొమ్ములో ఒక మంచి షీనారు పై వస్త్రమును రెండు వందల తులముల వెండిని ఏబది తులముల యెత్తుగల ఒక బంగారు కమ్మిని చూచి వాటిని డేరా మధ్య భూమిలో దాచిపెట్టెను (యెహో. 7:20-26). ఆకానును అతని కుటుంబ సభ్యులను ఆకోరు లోయలో రాళ్లతో గొట్టి కాల్చి చంపిరి (యెహో. 22:20). తనకు తన కుటుంబానికి మరణం తెచ్చుకొన్నాడు.

**2. <u>బిలాము</u>:-** ధనాపేక్షపరుడై బిలాము ప్రవక్త పాపము చేసి దేవుని ప్రజలను శపించయత్నించాడు. "తిన్నని మార్గము విడిచి బెయోరు కుమారుడైన బిలాము పోయిన మార్గమునుబట్టి త్రోవ తప్పిపోయిరి. ఆ బిలాము దుర్నీతివలన కలుగు బహుమానమును ప్రేమించెను; అయితే తాను చేసిన అతిక్రమము నిమిత్తము అతడు గద్దింపబడెను; ఎట్లనగా నోరులేని గార్ధభము మానవస్వరముతో మాటలాడి ఆ ప్రవక్తయొక్క వెఱ్ఱితనమును అడ్డగించెను (2 పేతు. 2:14-16, యూదా 11, ప్రక. 2:14). ఇశ్రాయేలీయులు దేవునికి ఆగ్రహము కల్గించి విసర్జింపబడునట్లు వారిని విగ్రహారాధనలోనికి, జారత్వము చేయునట్లు మోయాబీయుల రాజైన బాలాకుకు సలహానిచ్చెను బిలాము. బిలాము దుర్బోధననుసరించిన ఇశ్రాయేలీయులలో అనేకులు మోయాబీయురాండ్రతో గూడి విగ్రహారాధనలోను దానికి సంబంధించిన వ్యభిచారములోను దిగి మోసపోయిరి. అందువలన వారిలో 24,000మంది చంపబడిరి (సంఖ్యా. 25:1-9, 31:16, 22:22-35).

**3. <u>దెలీలా</u> (వేశ్య):-** దెలీలా అనగా మధురము అని అర్థము. ఆమె పేరులో ఉన్న మధురము జీవితములో లేదు. ఈమె ధనాపేక్షాపరురాలై సమ్సోనును మోసగించి అతనిని ఫిలిష్తీయులకప్పగించి వేలకొలది ప్రజల వధకు కారకురాలైయింది (న్యాయా. 16:4-18).

**4. <u>ఇస్కరియోతు యూదా</u>:-** సీమోను ఇస్కరియోతు కుమారుడు. పన్నెండుమంది అపొస్తలులలో నొకడు. ఇస్కరియోతు అనగా కెరియోతువాడని అర్థము. ఇది యూదా దేశమందలి ఒక గ్రామము. ఇతడు శిష్యులకు ఖజానాదారుడై యుండెను (యోహా. 12:6). ఇతడు ప్రభువును అమ్మివేయుటకు ధనాపేక్ష మొదటి కారణమై యుండవచ్చును. యేసును సిలువ వేయుచుండిరి అని యూదా కనుగొని సిగ్గుతో నింపబడినవాడై తాను నిరపరాధి రక్తమును వారికప్పగించితినని చెప్పుచు తాను

వారియొద్ద నుండి తీసికొనిన పైకమును పుచ్చుకొననందున దానిని గుడిలో విసిరివేసి ఉరిపెట్టుకొనెను (మత్త. 27:3-10, అపొ.కా. 1:18-19). అపొ.కా. 1:25 వచనముల ప్రకారము రక్షణార్థమైన పశ్చాత్తాపము యూదాకు కలుగలేదు అని గమనించుడి.

**5. <u>అననీయ సప్పీరా:-</u>** అననీయ అనగా యెహోవా దయ యెరూషలేము నందుండిన నొక యూదుడు. ఇతని భార్య పేరు సప్పీరా యెరూషలేము సంఘములో మొదటి వేషధారులయ్యారు. వీరు తమ పొలమును అమ్మి భార్య ఎరుకనే దాని వెలలో కొంత దాచుకొని కొంత తెచ్చి అంతయును దేవునికి ఇచ్చువారివలె నటించి దాని అపొస్తలుల పాదములయొద్ద బెట్టిరి (అపొ.కా. 5:1-2). దేవుడు వారికి మరణదండన విధించాడు (అపొ.కా. 5:6-10). దేవునియొద్ద అబద్ధమాడి అననీయ, సప్పీరాలు మరణమొందిరి. దేవుడు అబద్ధమును సహించడు అని దీనివలన ఆదిమ సంఘపు విశ్వాసులు గ్రహించిరి.

**6. <u>సొలొమోను రాజు:-</u>** సొలొమోను ఇశ్రాయేలీయులను పాలించిన రాజులందరికంటె ఐశ్వర్యవంతుడు (ప్రసంగి 2:6-8). దేవుడు తనకిచ్చిన సంపదతో తృప్తిపడక ఇంకా ఎక్కువ సంపాద్యము కావాలను కోరిక కలిగినవాడై సొలొమోను స్త్రీ లోలుడై విదేశీ స్త్రీలను వివాహమాడేవాడు. ఆ స్త్రీలు తమతో కూడ సంపదను తెచ్చేవారు. అందువలన అతడు ఇశ్రాయేలీయుల మధ్యకు విగ్రహారాధనను తీసికొని వచ్చెను. ధనాపేక్షవలన సొలొమోను తన ఆత్మీయ జీవితాన్ని పాడుచేసుకొన్నాడు (1 రాజు. 11:1-8).

ధనాపేక్షవలన కలుగు నష్టమును గమనించిన ఆగూరు దేవునికి ఇట్లు ప్రార్థించెను "దేవా, నేను నీతో రెండు మనవులు చేసికొనుచున్నాను నేను చనిపోకముందు వాటిని నాకనుగ్రహింపుము; వ్యర్థమైనవాటిని అబద్ధములను నాకు దూరముగా నుంచుము పేదరికమునైనను ఐశ్వర్యమునైనను నాకు దయచేయకుము తగినంత ఆహారము నాకు అనుగ్రహింపుము" ఎక్కువైన యెడల నేను కడుపునిండినవాడనై నిన్ను విసర్జించి-యెహోవా ఎవడని అందునేమో లేక బీదనై దొంగిలి నా దేవుని నామమును దూషింతునేమో (సామె. 30:7-9). ధనాపేక్ష సమస్తమైన కీడులకు మూలము. ధనాపేక్ష దేవుని మరచులాగున మనలను నడిపించగలదు. అస్థిరమైన ధనమునందు నమ్మిక యుంచక సుఖముగా అనుభవించుటకు సమస్తమును మనకు ధారాళముగా దయచేయు దేవునియందే నమ్మిక యుంచుడని ఆజ్ఞాపించుము (1 తిమో. 6:17-19).

ధనమును గూర్చి యోబు ఇట్లనెను "సువర్ణము నాకు ఆధారమనుకొనిన యెడలను, నా ఆశ్రయము నీవేనని మేలిమి బంగారముతో నేను చెప్పిన యెడలను, నా ఆస్తి గొప్పదని గాని, నా చేతికి విస్తారమైన సొత్తు దొరికెనని గాని నేను సంతోషించిన యెడలను ..... పరముననున్న దేవుని దృష్టికి నేను వేషధారినవుదును" (యోబు 31:24-28). ధనమును నమ్ముకొనువాడు పాడైపోవును నీతిమంతులు చిగురాకులవలె వృద్ధి నొందుదురు" (సామె. 11:28). గనుక ప్రియమైన పాఠకులారా ధనాపేక్ష లేనివారై దేవుడు మనకిచ్చిన వాటితో తృప్తి కలిగి జీవించుడి. దేవుడు మిమ్మును మీ కుటుంబములను దీవించును గాక!

***

## ఈ నలుగురు

ఓ. శ్రీధరరావు, M.A.,
PT School 9154927278

<u>మూలవాక్యము:</u> లూకా 10:36-42

ప్రభువునందు ప్రియులైన కృపావాక్యము పాఠకులకు అందరికి ప్రభువైన యేసుక్రీస్తు నామమున వందనములు. దేవుని మహాకృపనుబట్టి అందరు బాగున్నారని తలంచుచున్నాను.

ముఖ్యంగా మనం సంభాషించవలసిన విషయము బైబిల్‌లో ఉన్న నలుగురు వ్యక్తులు వారియొక్క పనులు గూర్చి సంభాషింతుము.

I. <u>మార్త</u> (అనగా అర్థము లేడి) ~~ఈ~~మె బెతనియ గ్రామస్థురాలు, మరియ ~~ఈ~~మె సహోదరి, లాజరు ~~ఈ~~మెకు సహోదరుడు. యోహా. 11:1-2

1) యేసుక్రీస్తును తన యింట చేర్చుకొనెను. లూకా 10:38

2) విస్తారమైన పనిపెట్టుకున్నది. 10:39

3) మరియు ప్రభువునొద్దకు వచ్చి ప్రభువా నీకు చింత లేదా అని ఆయనను ప్రశ్నిస్తుంది.

4) నాకు సహాయము చేయుమని ఆమెతో చెప్పుమనెను. 10:40

5) అందుకు ప్రభువు మార్తా మార్తా నీవనేకమైన పనులను గూర్చి విచారము కలిగి తొందరపడుచున్నావు గాని. 10:41

6) అవసరమైనది ఒక్కటే. 10:41

7) మరియు ఉత్తమైనదానిని ఏర్పరచుకొనెను. 42

8) ఆది ఆమెయొద్ద నుండి తీసివేయబడదు. 42v

ఈ విషయములన్నియు గమనించినప్పుడు యేసుక్రీస్తును తన యింటికి ఆహ్వానించింది. అయితే ఇంటి పనులలో నిమగ్నమైపోయినది. ఆయనను పిలిచి యింటిలో పనిచేయుటకు వెళ్లిపోయినది. దీనినిబట్టి మనము చూచినప్పుడు ఉపచారము చేయుట, పరిచారము చేయుట ఆమెకు ఇష్టము. కొంతమందికి ప్రభువు పనిచేయుటకంటే సొంత పనులు చేయుటే యిష్టంగా ఉండును గాని అవసరమైనది ఒక్కటే అని గుర్తుంచుకొనుము.

II. <u>మరియ</u> (అనగా అర్థము ప్రియమైనది, ఉల్లాస, ఆనందంతో కూడిన అనే అర్ధము)

1) ఈమె మార్తకు సహోదరి. 10:39

2) ఈమె యేసుక్రీస్తు బోధ వినుచుండెను. లూకా 10:39

3) ఈమె యేసు పాదముల చెంత కూర్చున్నది. లూకా 10:39

4) బెతనియలో విందు జరిగినప్పుడు యేసు పాదములపై అత్తరు పూసి ఆమె తలవెంట్రుకలతో ఆయన పాదములను తుడిచెను. యోహా. 12:3

5) అవసరమైనది ఎన్నుకొన్నది. 42

6) ఉత్తమమైనదానిని ఏర్పరచుకొన్నది

7) ఇది ఆమెయొద్ద నుండి తీసివేయబడదు

8) విలువైన అత్తరు తీసుకొనివచ్చిన స్త్రీ. యోహా. 12:3

9) దాని వెల మూడువందల దేనాలు యూదా అనుచున్నాడు. యోహా. 12:5

ఈ విషయములన్నియు గమనించినప్పుడు మరియ మార్తకంటే ఎంతో విలువైన పని చేసింది. ఆయన పాదములచెంత కూర్చుని ఆయన బోధ వినుట మాత్రమే కాకుండా శ్రేష్టమైన, విలువైన అత్తరు ప్రభువు పాదములపై పూసింది. కనుక ప్రభువుకు అవసరమైన పనిని చేసినట్లు చూచుచున్నాము. అందువలన ఈమె నా విషయమై మంచి పని చేసెను అని ప్రభువు చెప్పుచున్నాడు. మనము ప్రభువుకు శ్రేష్ఠమైనవాటిని అర్పించాలి. ఆయనను ఘనముగా ఎంచాలి. ఆయన బోధ వినుటకు ప్రాధాన్యత ఇవ్వాలి. కనుక మరియవలే ఉండుటకు నేర్చుకొనుట మంచిది.

## III. <u>లాజరు:</u> (అనగా అర్ధము "దేవుడు సహాయము చేసాడు")

1) లాజరు మరియ మార్తల సహోదరుడు. యోహా. 11:1-2

2) యేసుక్రీస్తుచే మృతులలో నుండి లేపబడినవాడు. యోహా. 11:43

3) నాలుగు దినములు సమాధిలో ఉన్నాడు. యోహా. 11:17

4) ప్రభువునకు స్నేహితుడు. యోహా. 11:11

5) ఆయనతో భోజనమునకు కూర్చున్నవాడు. యోహా. 12:2

కనుక ప్రియమైనవారలారా లాజరు అనే పేరు అర్ధమునకు తగినట్లు చనిపోయిన వ్యక్తి "దేవుని సహాయమువలన తిరిగి బ్రతికింపబడినవాడు", అందువలన మార్త, మరియలు బెతనియలో యేసుకు విందు ఏర్పాటుచేసినప్పుడు ఆయనతోపాటు విందుకు కూర్చుండినవాడు. కాబట్టి సమాధిలోనికి వెళ్లినవాడు, కంపుకొట్టే స్థితిలో ఉండవలసినవాడు ఇప్పుడు ప్రభువుతో విందులో కూర్చున్నాడు. ఇది దేవునియొక్క గొప్ప కార్యము ఆయన "సమాధిలో నుండి నీ ప్రాణమును" విమోచించువాడు (కీ. 103:4). మృతులను సజీవులుగా చేయువాడు (2 కొరి. 1:9). కావున ప్రభువుతో విందులో కూర్చున్నాడు. మనము పాపము విషయములో మృతిపొంది బాప్తిస్మముద్వారా తిరిగి లేపబడి ఆరాధనలో ప్రభు భోజనములో పాల్గొనుచున్నారు. గమనించవలయును.

## IV. <u>ఇస్కరియోతు యూదా:</u> (లాటిన్ భాషలో హంతకుడు, ద్రోహం, మోసము అని అర్ధము)

1) యేసుక్రీస్తు శిష్యులలో ఒకడు పంద్రెండవవాడు. మత్త. 10:4

2) ప్రభువును అప్పగించినవాడు. మత్త. 26:14-15

3) ప్రభువుకంటే అత్తరు విలువైనదిగా చూచుచున్నాడు. యోహా. 12:4

4) చెడు ఉద్దేశ్యము కలిగిన వ్యక్తిగా కనబడుచున్నాడు. యోహా. 12:5

5) బీదలమీద శ్రద్ధ కలవాడు కాడు. యోహా. 12:6

6) డబ్బు సంచి అతనియొద్ద ఉన్నందున అతడు ఎంతో చెడు స్వభావము కలిగియున్నాడు. యోహా. 12:6.

యేసుక్రీస్తు శిష్యుడై యుండియు ఆయన విషయమై మంచి ఉద్దేశ్యము లేనివాడుగా ఉన్నాడు. కావున మనలో ఎంతమంది ఇస్కరియోతు యూదావలే ఉన్నాము.

మార్తవలే, లాజరువలే, ఇస్కరియోతు యూదావలే "ఈ నలుగురు"లో ఎవరిని పోలియున్నావు ప్రశ్నించుకో సోదరుడా. సోదరి మార్తవలే పరిచారము చేయు కాని మరియవలే ఆయన బోధ కూడా విను లాజరువలే ఆయన విందులో పాల్గొను కాని ఇస్కరియోతు యూదావలే ఉండవలదు.

అందరికి వందనములు

***

## ఓ జీవన నేస్తమా జాగ్రత్త!-139

కె. సంధ్యారాణి, B.A.
పి.టి.స్కూల్

కృపావాక్యము చదువరులకు నా హృదయపూర్వక వందనములు తెలియజేస్తూ వున్నాను.

ఎస్తేరులో వున్న మంచి గుణమేమనగా ఆమె ప్రార్థనాపరురాలు.

అదారు అను పండ్రెండవనెల పదమూడవ దినమందు యౌవనులనేమి వృద్ధులనేమి శిశువులనేమి స్త్రీలనేమి యూదుల నందరిని ఒక్కదినమందే బొత్తిగా నిర్మూలము చేసి వారి సొమ్ము కొల్లపుచ్చు కొమ్మని తాకీదులు అంచెవారిచేత రాజ్య సంస్థానములన్నిటికిని పంపబడెను (ఎస్తేరు 3:13).

ఇది మొర్దెకైకు తెలిసినప్పుడు తన బట్టలు చింపుకొని గోనెపట్టలు వేసికొని మహా శోకముతో రోదనము చేస్తాడు. ఈ విషయము రాణియైన ఎస్తేరుకు కూడా తెలుపబడుతుంది.

మొర్దెకై ఎస్తేరుతో ఇట్లు ప్రత్యుత్తర మిచ్చి రాజనగరులో ఉన్నంతమాత్రముచేత యూదులందరికంటె నీవు తప్పించుకొందువని నీ మనస్సులో తలంచుకొనవద్దు; నీవు ఈ సమయమందు ఏమియు మాటలాడక మౌనముగానున్న యెడల యూదులకు సహాయమును విడుదలయు మరియొక దిక్కునుండి వచ్చును గాని, నీవును నీ తండ్రి యింటివారును నశించుదురు. నీవు ఈ సమయమునుబట్టియే రాజ్యమునకు వచ్చితివేమో ఆలోచించుకొనుమని చెప్పుమనెను (ఎస్తేరు 4:13,14).

ప్రియులారా రాజుగారిదగ్గరనుండి యూదులందరికి ఒక తాకీదు వెళ్లిపోయింది.

అదేమనగా యూదుల మరణశాసనము. ఎస్తేరు మరియు మొర్దెకై కూడా యూదులు కనుక వారు కూడా మరణించవలసి వస్తుంది. అందుకే మొర్దెకై అంటున్నాడు నీవు రాజనగరిలో వున్నంత మాత్రమున అనగా రాజుగారి భార్యవైనంత మాత్రమున నీవు మరణమును తప్పించుకొందువని కలలో కూడా అనుకోకు. ఇలాంటి సమయము ఒకటి వస్తుందనేమో దేవుడు నిన్ను రాణిగా చేసాడు అంటున్నాడు. అనగా ఇచ్చట యూదులను రక్షించేటువంటి బాధ్యతను మొర్దెకై ఎస్తేరుకు అప్పజెప్పుచున్నాడు.

అప్పుడు ఎస్తేరు మొర్దెకైతో మరల ఇట్లనెను. నీవు పోయి షూషనునందు కనబడిన యూదులనందరిని సమాజమందిరమునకు సమకూర్చి, నా నిమిత్తము ఉపవాసముండి మూడుదినములు అన్నపానములు చేయకుండుడి; నేనును నా పనికత్తెలును కూడ ఉపవాసముందుము; ప్రవేశించుట న్యాయవ్యతిరిక్తముగానున్నను నేను రాజునొద్దకు ప్రవేశించుదును; నేను నశించిన నశించెదను. అటువలెనే మొర్దెకై బయలుదేరి ఎస్తేరు తనకు ఆజ్ఞాపించిన యంతటి ప్రకారముగా జరిగించెను (ఎస్తేరు **4:15-17**).

ప్రియులారా ఎస్తేరు తీసుకొన్న నిర్ణయము ఎంత గొప్పదో చూడుడి. తన ప్రాణమునకు తెగించి ఆమె రాజునొద్దకు వెళ్లుటకు సిద్ధపడింది. ఎందుకనగా భార్యయైనప్పటికిని రాజుగారి అనుమతి లేకుండగా ఆమె వెళ్లకూడదు.

మూడుదినములు ఎస్తేరు, ఆమె పనికత్తెలు మరియు యూదులందరు కూడా అన్నపానములు చేయక ఉపవాసముండి దేవునికి విన్నవించుకొన్నారు. దానికి ఫలితముగా యూదులు కనికరించబడి మరణశిక్షనుండి వారు తప్పించుకోబడ్డారు.

దీనికి గల కారణం ప్రార్థన. ప్రార్థన అనునది చాలా శక్తివంతమైనది మనము నీతిమంతులమైతే దేవుడు ఎస్తేరు మొరను విన్నట్లుగానే మన మొరను కూడా ఆయన ఆలకిస్తాడు. ఎందుకనగా ఆయన పాపుల మనవి ఆలకించడు కాబట్టి.

దేవుడు పాపుల మనవి ఆలకింపడని యెరుగుదుము; ఎవడైనను దేవభక్తుడై యుండి ఆయన చిత్తముచొప్పున జరిగించిన యెడల ఆయన వాని మనవి ఆలకించును (యోహాను **9:31**).

ప్రియసోదరీ ఈ వాక్యభాగమును గమనించారా ఎవడైనను ఆయన చిత్తము చొప్పున జరిగించినప్పుడు మాత్రమే ఆయన వారి మనవి వింటాడు కానీ మనము అబద్ధికులుగా, అసూయతో, కక్ష్యలతో పాపులుగా బ్రతికినంత కాలము ఆయన మన ప్రార్థనను ఆలకించడు.

ఈ దినములలో యౌవ్వనస్థులు విచ్చలవిడిగా చెడిపోవుటకు కారణం వారు ప్రార్థనను చేయపోవుట. ముందు తల్లిదండ్రులు ప్రార్థనాపరులైతేనే వారిని చూసి బిడ్డలు నేర్చుకొంటారు. అలాంటిది తల్లిదండ్రులే ఎప్పుడూ సెల్‌ఫోన్లతో కాలక్షేపం చేస్తుంటే వారిని చూసి యౌవ్వన బిడ్డలు ఏమి నేర్చుకొంటారు. కనుక ప్రియసోదరీ మనం సాతాను బిడ్డలము కాదు వానికి బానిసలైపోవుటకు, దేవుని బిడ్డలము కనుక ఎస్తేరువలే భక్తిని, నీతిని, ప్రార్థనా జీవితాన్ని మనందరము అలవర్చుకోవాలని ఆశిస్తూ ఈ సంచికను ముగిస్తున్నాను.

***

ప్రసంగ వ్యాసము | కె.జి. కుమార్

## పరిచర్య

హెబ్రీ 3:5

**మూలవాక్యము:**

సంఘము ముందు చెప్పబోవు సంగతులకు సాక్ష్యార్థముగా మోషే పరిచారకుడైయుండి దేవుని యిల్లంతటిలో నమ్మకముగా ఉండెను.

**ముఖ్యఉద్దేశ్యము:**

పరిచర్య అనునది ఒక గొప్ప వరము, ఆశీర్వాదము, పరిచర్య చేయు మనస్సుకు ఆత్మకు, శరీరమునకు కలుగు దీవెన.

**ఉపోద్ఘాతము:-**

1) దేవుని ఇల్లంతటిలో నమ్మకమైన పరిచారకుడు మూడు రకములైన పరిచారకులు.

2) Christ as a servant. Mt. 20:26-28

3) దైవజనులైనవారు పరిచారకులు. ఎఫె. 4:13, 1 థెస్స. 3:5, అపొ.కా. 6:4

4) క్రైస్తవులు పరిచారకులు. ఎఫె. 4:25

ఎ) క్రైస్తవులు పరిచర్య చేయుదురా?

బి) క్రైస్తవులు బానిసలా

సి) నేటి క్రైస్తవులు ఏమి కోరుకొనుచున్నారు?

**చర్చనీయాంశము:-**

I. క్రీస్తుప్రభువును గూర్చి

ఎ) క్రీస్తుప్రభువు ఎవరు?

1) దేవుని అదృశ్య స్వరూపి. కొల. 1:18

2) దేవుని మహిమయొక్క తేజస్సు. హెబ్రీ 1:3

3) ఆయనను చూచువాడు దేవుని చూచుచున్నాడు. యోహా. 14:9

4) ఆయనలో జీవముంటే ఆ జీవములో మనుష్యులకు వెలుగు. యోహా.1:4

5) కృపాసత్య స్వరూపి. 1:14

బి) క్రీస్తు పరిచర్య

1) దాని నిజ స్వరూపము. ఫిలి. 2:5-8

2) మీరైతే ఆలాగు ఉండరాదు, మీలో గొప్పవాడు చిన్నవానివలెను, అధిపతి పరిచారకునివలెను ఉండవలెను. గొప్పవాడెవడు? భోజన పంక్తిని కూర్చుండువాడా పరిచర్య చేయువాడా? పంక్తిని కూర్చుండువాడే గదా? అయినను నేను మీ మధ్య పరిచర్య చేయువానివలె ఉన్నాను. లూకా 22:27

3) ప్రభు పాద పరిచర్య. హెబ్రీ 13:4-7

4) పరిచర్య చేయుట. మత్త. 20:28

II. దైవజనులు పరిచారకులు

ఎ) మేము మీ పరిచారకులము. 2 కొరి. 4:6

బి) సువార్తకు పరిచారకులు. ఎఫె. 3:7

సి) సువార్తవలన పరిచారకులు. కొల. 1:23

డి) సంఘమునకు పరిచారకులు. కొల. 1:25

III. క్రైస్తవులు పరిచారకులా?

ఎ) గొప్పవాడు సేవకుడు. మత్త. 23:10

బి) అందరికి పరిచారకులు. మార్కు 9:35

IV. క్రైస్తవులు ఏమి కోరుకొనుచున్నారు?

ఎ) క్రైస్తవులు క్రైస్తవులు వందనములు చెప్పుకొనుటలేదు.

బి) నేను వారికన్నా చదువరిని వారే నాకు వందనములు చెప్పవలెను.

సి) కులాల ఫీలింగ్స్, అయితే నీ కులము పరలోకములో ఎక్కడ వుండును?

డి) మన పరిచర్య మనుష్యులకు కాదు గాని దేవుని పేరట మనుష్యులకు చేయుట

**ముగింపు:**

పరిచర్య చేయడమన్నది ఒక పెద్ద దీవెన, ఆశీర్వాదము. దానిని చేసి మహాత్ములైనవారు కలరు. పరిచర్య చేయించుకొనువారు సోమరులును బద్ధకస్థులై యున్నారు. ఒకడు పరిచర్య చేయుటలో పొందు దీవెన వెల లేనిది, సాటిలేనిది. క్రైస్తవులందరు ఒకరికి ఒకరు పరిచర్య చేసిన యెడల సోమరులెవరు బద్ధకస్తుడెవడు గాని అది క్రీస్తుప్రభువు శరీరము మన శరీరములోని అవయవమును పనిచేయక సోమరియైన యెడల మన శరీరమేమగును? క్రైస్తవులు పరిచర్య చేయుట ఒక మహిమాయుక్తమైన కార్యమని చేయుచున్నారు.

చెప్పండి ప్రోత్సహించండి పంపించండి

# ఉచిత బైబిల్ ట్రైనింగ్

## పి.టి. స్కూలునందు

## పురుషులకు, స్త్రీలకు అడ్మిషన్స్ జరుగుచున్నవి

→ 1 సం॥ (D.Th.) లేదా 2 సం॥ (B.Th.) తెలుగు మీడియం బైబిల్ ట్రైనింగ్ కొరకు

విద్యార్హతలు : పదవ తరగతి ఫెయిల్ లేక ఆ పైన

→ 1 సం॥ (D.Th.) లేదా 3 సం॥ (B.B.S. or B.D.) ఇంగ్లీషు మీడియం బైబిల్ ట్రైనింగ్ కొరకు

విద్యార్హతలు : ఇంటర్ ఫెయిల్ లేక ఆ పైన

**(గ్రీకు, ఇంగ్లీషు నేర్పుట మా ప్రత్యేకము)**

**చేతివృత్తులు :** 1) టైపు 2) టైలరింగ్ 3) కంప్యూటర్ 4) టి.వి. & సెల్‌ఫోన్ నేర్పబడును.

→ **నెలకు 5 రోజుల బైబిల్ ట్రైనింగ్**

వయస్సుతో సంబంధం లేదు, సంఘబేధం లేదు, అన్ని మతశాఖలవారికి మా ఆహ్వానం

పెండ్లి అయినవారు, సంఘకాపరులు లేక సువార్తికులకు మాత్రమే

విద్యార్హతలు : పదవ తరగతి లేక ఆ పైన

**ఒరిజనల్ టి.సి. లేదా మార్క్‌లిస్ట్‌గాని తప్పనిసరిగా తీసుకొనిరావలెను**

## అందరికి నెలసరి స్టైఫండ్ రూ.600

**అందరికి ఉచిత భోజనము, వసతి ఏర్పాటుచేయుబడును**

స్తుతి ఫలితము


ఆసక్తి గలవారు ఈ క్రింది చిరునామాను సంప్రదించండి

డైరెక్టర్, పి.టి.స్కూలు, తూరంగి, కాకినాడ-16

సెల్: 9849031095, 9441754711

email: **kedarisetti_2000@yahoo.com**

website: www.preacherstrainingschool.in

# బైబిల్‌విద్యనందు ఆసక్తి కలిగినవారందరికి గొప్ప సువర్ణావకాశం

## దూరవిద్యాభ్యాసము ద్వారా బైబిల్ తర్ఫీదు (డిస్టన్స్ ఎడ్యుకేషన్) సంఘ భేదము లేదు

### మీ ఇంటివద్ద నుండి B.Th. డిగ్రీ పొందవచ్చును

### కోర్సు వ్యవధి : 18 నెలలు, 4 సెమిస్టర్స్ తెలుగు మీడియం

**గమనిక** ఇందు జాయిన్ అవుటకు స్త్రీ, పురుషులకు అవకాశము కలదు. ఏ మతశాఖవారైనా జాయిన్ కావచ్చును ఆసక్తి గలవారు మా వద్దకు వచ్చి బుక్స్ కొనుక్కున్నట్లైతే రూ.750 అగును లేక ఈ దిగువ బ్యాంక్‌లో రూ.850 బుక్స్ కాస్ట్ + పోస్టేజ్‌కి పే చేసిన యెడల మిమ్ములను జాయిన్ చేసుకొని మీకు కావలసిన మెటీరియల్ అంతా ఇంటికి పంపించగలము. వివరములకు 9441754711 సంప్రదించగలరు.

**ది సౌత్ ఇండియన్ బ్యాంక్, కాకినాడ**
RTGS Code: SIBL0000126 , అకౌంట్ నెం. 0126053000006977

**Phone Pay or Google Pay No. 9441754711**
**మరియు అడ్రస్ పంపించగలరు**

సెమిస్టర్ పరీక్షలు ప్రతీ సంవత్సరం ఏప్రిల్ ఆఖరి వారము మరియు డిశంబరు రెండవ వారములో జరుగును. పరీక్షలు మూడు రోజులు (మంగళ, బుధ, గురు) జరుగును. ఈ మూడు రోజులు మీకు భోజనము మరియు వసతి ఉచితము.